డీజీపీ కుమార్తె వివాహంలో మంత్రి సవితమ్మ 2లో



# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్: సంపుటి :13 - సంచిక 167 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ సోమవారం 28- 10 - 2024 పేజీలు : వెల - 2




## ఆమ్రపాలికి కీలక పోస్టింగ్



అమరావతి, అక్టోబర్ 27పల్లె వెలుగు న్యూస్

తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిన సీనియర్ ఐఏఎస్ అధికారులకు చంద్రబాబు ప్రభుత్వం ఆదివారం పోస్టింగులు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఏపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీగా కాటా ఆమ్రపాలిని నియమించింది. అలాగే ఏపీ టూరిజం అథారిటీ సీఈఓగా ఆమెకు పూర్తి అదనపు బాధ్యతలు కేటాయించింది. ఇక కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణి ప్రసాద్‌ను నియమించింది. ఇప్పటి వరకు ఏం ఏం నాయక్ కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు నిర్వహించే వారు. ఆయన్ని ఆ బాధ్యతల నుంచి ప్రభుత్వం రిలీవ్ చేసింది. అలాగే ఆరోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌గా వాకాటి కరుణను నియమించింది.

## సీఎం చంద్రబాబును కలిసిన ౹౩ఎఫ్ ఆయిల్ పామ్ ఎండీ సంజయ్ గోయెంకా

- వరద బాధితులకు రూ.1 కోటి విరాళం
- చెక్ ను చంద్రబాబుకు అందించిన 3ఎఫ్ సంస్థ ఎండీ, డైరెక్టర్
- సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన సీఎం




ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సంజయ్ గోయెంకా, సంస్థ డైరెక్టర్ ఆశిష్ గోయెంకా నేడు కలిశారు. ఇటీవల ఏపీలో వరదలు బీభత్సం సృష్టించి నేపథ్యంలో, వరద బాధితుల సహాయార్థం వారు రూ.1 కోటి విరాళం తాలూకు చెక్ ను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించారు.

ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. 3ఎఫ్ ఆయిల్ పామ్ సంస్థ పామాయిల్ శుద్ధి రంగంలో అగ్రగామి కంపెనీగా ఉందని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ సౌకర్యంతో రూ.300 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, తద్వారా రాష్ట్రంలో తమ వ్యాపార విస్తరణకు ఆసక్తి చూపిస్తున్నారని వివరించారు.

## గత ప్రభుత్వం చేసినట్టు పంచాయతీ నిధులు పక్కదారి పట్టించవద్దు: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- పంచాయతీల్లో అభివృద్ధి పనులపై అధికారుల తనిఖీలు
- నేడు సమీక్ష నిర్వహించిన పవన్ కల్యాణ్
- ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీపడొద్దని అధికారులకు నిర్దేశం 5లో
- ప్రతి దశలోనూ తనిఖీలు చేస్తుండాలని ఆదేశాలు






## కార్పొరేషన్ పరిధిలోని అక్రమ లేఅవుట్లపై చర్యలు

గుంటూరు పల్లె వెలుగు న్యూస్

- గుంటూరు కార్పొరేషన్ పరిధిలో 40 వరకు అక్రమ లేఅవుట్లు
- బోర్డులు, హద్దు రాళ్లు తొలగించిన అధికారులు
- అనధికార లేఅవుట్లలో స్థలాలు, ఇళ్లు కొనుగోలు చేయవద్దన్న కమిషనర్

గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమ లేఅవుట్లపై అధికారులు కొరడా ఝుళిపించారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో ఆర్టీసీ ఆఫీసు రోడ్డు, సీతయ్యడొంక రోడ్డులోని లేఅవుట్లలో బోర్డులు, హద్దురాళ్ళు తొలగించారు. అక్రమ లేఅవుట్లపై ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకున్న కార్పొరేషన్ అధికారులు చర్యలకు శ్రీకారం చుట్టారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ... గుంటూరులో ఇప్పటివరకు 40 అక్రమ లేఅవుట్లను గుర్తించామని వెల్లడించారు. అనధికార లేఅవుట్లపై వారం రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని తెలిపారు. అనధికార లేఅవుట్లపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని మున్సిపల్ కమిషనర్ వివరించారు.

## జగన్ కుటుంబంలో ఫ్యామిలీ డ్రామా నడుస్తోంది: పట్టాభి 2లో

- రచ్చకెక్కిన జగన్-షర్మిల ఆస్తుల వ్యవహారం
- వాళ్ల ఆస్తులతో చంద్రబాబుకు ఏం సంబంధం అన్న పట్టాభి
- చంద్రబాబు సమక్షంలో ఎంవోయూ చేసుకున్నారా అంటూ ఆగ్రహం




జగన్-షర్మిల ఆస్తుల పంపకం వ్యవహారంపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్పందించారు. జగన్ కుటుంబంలో ఫ్యామిలీ డ్రామా నడుస్తోందని అన్నారు.




- ఓ వైపు ఇన్వెస్టర్లతో వరుస భేటీలు.. మరో వైపు పార్టీ కేడర్‌తో ఫొటోలు
- అభిమానులను నిరాశపరచకుండా ఫొటోలు దిగిన నారా లోకేశ్
- శాన్ ఫ్రాన్సిస్కోలో బిజీబిజీగా గడిపిన మంత్రి 2లో

## ‘డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్’తో తస్మాత్ జాగ్రత్త..

## దేశ ప్రజలను హెచ్చరించిన ప్రధాని మోదీ..

ప్రస్తుత రోజుల్లో ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అమాయకులను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు తెగబడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలను హెచ్చరించారు. ముఖ్యంగా ‘డిజిటల్ అరెస్ట్’ మోసంపై ఎప్పటికప్పుడూ అప్రమత్తంగా ఉండాలని మోదీ సూచించారు.అక్టోబర్ 27, ఆదివారం నాడు ‘మన్ కీ బాత్’ 115వ ఎపిసోడ్‌లో దేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ.. “డిజిటల్ అరెస్ట్ మోసం”పై మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఒక వ్యక్తి పోలీసు యూనిఫాం ధరించిన ఆడియో-వీడియో క్లిప్‌ను ప్లే చేశారు. అందులో మొబైల్ నంబర్‌ను బ్లాక్ చేసేందుకు బాధితుడి ఆధార్ నంబర్‌ను అడుగుతుడటం అందులో కనిపిస్తోంది. 2లో




### రాజ్ పాకాల

## ఫాంహౌస్ లో సోదాలు

- కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఫాంహౌస్ పై పోలీసుల దాడులు
- నేడు రాయదుర్గం ఓరియన్ విల్లాస్ వద్ద ఎక్సైజ్ సిబ్బంది తనిఖీలు అడ్డుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- తాజా పరిస్థితులపై డీజీపీకి ఫోన్ చేసి మాట్లాడిన కేసీఆర్



కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఫాంహౌస్ పై పోలీసు దాడులు, రాజ్ పాకాల సోదరుడి విల్లాలో ఎక్సైజ్ సిబ్బంది సోదాలపై బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ స్పందించారు. ఇవాళ రాయదుర్గం ఓరియన్ విల్లాస్ వద్ద ఎక్సైజ్ సిబ్బంది సోదాలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడ్డుకున్నారు. దాంతో పోలీసులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, కేసీఆర్ తాజా పరిస్థితుల పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ సాయంత్రం కేసీఆర్ రాష్ట్ర డీజీపీ జితేందర్ కు ఫోన్ చేసి మాట్లాడారు. తనిఖీలు చేయడానికి సెర్చ్ వారెంట్ ఉందా? వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారు? తక్షణమే సోదాలు ఆపాలి అని స్పష్టం చేశారు.

## విమాన ప్రయాణం చేసే అయ్యప్ప భక్తులకు కేంద్రం గుడ్ న్యూస్

- ఇరుముడి విషయంలో కేంద్ర విమానయాన శాఖ భద్రత నిబంధనలు సడలింపు
- అయ్యప్ప భక్తులు విమానంలో తమతో పాటే ఇరుముడి తీసుకువెళ్లవచ్చన్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు
- కేంద్ర మంత్రికి ఎక్స్ వేదికగా అభినందనలు తెలుపుతున్న అయ్యప్ప భక్తులు వివరాలు 4 లో



## తిరుపతిలోని హోటళ్లకు ఆగని బాంబ్ బెదిరింపులు!



# గుంటూరు

## కార్పొరేషన్ పరిధిలోని అక్రమ లేఅవుట్లపై చర్యలు

అనధికార లేఅవుట్ల యజమానులకు నోటీసులు ఇస్తున్నామని చెప్పారు. అనధికార లేఅవుట్ల వల్ల ల్యాండ్ టైటిల్ వివాదాలు, కోర్టు కేసులు, మౌలిక సదుపాయాల సమస్యలు వస్తాయని... ప్రజలు జాగ్రత్త వహించాలని తెలిపారు. అక్రమ లేఅవుట్లలో ఇళ్లు, స్థలాలు తీసుకుంటే అనేక రకాలుగా నష్టపోతారని స్పష్టం చేశారు.

గుంటూరు కార్పొరేషన్ పరిధిలో అన్ని రకాల అనుమతులున్న లేఅవుట్లు చాలా ఉన్నాయని, వాటిలోనే ఇళ్లు, ప్లాట్లు తీసుకోవాలని సూచించారు.

## జగన్ కుటుంబంలో ఫ్యామిలీ డ్రామా నడుస్తోంది: పట్టాభి

తాడేపల్లి ఇంటికి ఊడిగం చేసే ముఠాగా సజ్జల, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి ఉన్నారని విమర్శించారు. తాడేపల్లి ఇంటి నుంచి ఆదేశాలు రాగానే చెప్పింది చెప్పినట్టు చేస్తారు అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు చేతిలో షర్మిల కీలుబొమ్మగా మారిందని ప్రచారం చేస్తున్నారని పట్టాభి మండిపడ్డారు.

"జగన్ కు, తనకు మధ్య 2019లో ఒప్పందం కుదిరిందని షర్మిల చెబుతున్నారు. ఆస్తుల పంపకం విషయమై ఎంవోయూ జరిగిందని షర్మిల అంటున్నారు. కానీ జగన్ ఆ ఒప్పందానికి కట్టుబడకుండా తనపైనా, తల్లిపైనా కేసు పెట్టినట్టు ఆమె ఆరోపిస్తున్నారు.

మరి, చంద్రబాబు సమక్షంలో జగన్, షర్మిల మధ్య ఎంవోయూ జరిగిందా? జగన్, షర్మిల కుటుంబ వ్యవహారాలో చంద్రబాబుకు ఏం సంబంధం? లేకపోతే, జగన్ తో చంద్రబాబే కోర్టులో పిటిషన్ వేయించారా? మీ నాయకుడు ఎవరికి చెప్పి కోర్టులో పిటిషన్ వేశారు?

సొంత తల్లి, చెల్లిని కోర్టుకు ఈడ్చి రచ్చ చేసింది మీ నాయకుడే! పైగా... ఇది చాలా చిన్న విషయం... ఘర్ ఘర్ కీ కహానీ అని జగన్ చెప్పారు. మీరు చేసే తప్పుడు పనులను అందరికీ ఆపాదించే ప్రయత్నం చేయొద్దు" అంటూ పట్టాభి హితవు పలికారు.

## అమెరికాలోనూ మంత్రి నారా లోకేశ్‌కు అభిమానుల తాకిడి!

పెట్టుబడుల ఆకర్షించడమే లక్ష్యంగా అమెరికా వెళ్లిన ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు అక్కడ కూడా అభిమానుల తాకిడి తప్పలేదు. శాన్ ఫ్రాన్సిస్కోలో ఒకవైపు పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలతో క్షణం తీరికలేకుండా బిజీబిజీగా ఉంటూనే... మరోవైపు తనను కలిసేందుకు వచ్చిన అభిమానులను పలకరించారు. వారిని నిరాశ పరచకుండా ఫొటోలు దిగారు.

శాన్ ఫ్రాన్సిస్కోలో మంత్రి బసచేసిన ఫోర్ సీజన్స్ హొటల్ వద్దకు సుమారు 200 మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. వారి కోరిక మేరకు మంత్రి లోకేశ్ వారితో ఫొటోలు దిగారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి వారి సాధకబాధకాలను తెలుసుకున్నారు.

ఇదిలావుంచితే, 2వ రోజు పలువురు పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ ముఖాముఖి సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. గూగుల్ సీటీవో ప్రభాకర్ రాఘవన్, జనరల్ అటామిక్స్ సీఈవో డాక్టర్ వివేక్ లాల్, నియోట్రైబ్ వెంచర్స్ ఫౌండర్ కిట్టూ కొల్లూరి, జనరల్ కేటలిస్ట్ ఎండీ నీరజ్ అరోరా, ఐ స్పేస్ ప్రెసిడెంట్ రాజేష్ కొత్తపల్లి, సీఎఫ్‌వో ప్రసాద్ పాపుదేసి, గూగుల్ మాజీ అధికారి సారిన్ సువర్ణ, స్మియోటా కంపెనీ ప్రతినిధులతో మంత్రి లోకేశ్ ముఖాముఖ భేటీ అయ్యారు. రాష్ట్రంలో కొత్తగా తెచ్చిన పారిశ్రామిక పాలసీలు, ప్రోత్సాహకాలను వారికి వివరించారు.

## తిరుపతిలోని హొటళ్లకు ఆగని బాంబ్ బెదిరింపులు!

తిరుపతిలోని హొటల్స్ కు వరుస బాంబు బెదిరింపు మెయిల్స్ రావడం కలకలం రేపుతున్నాయి. గత రెండు రోజులుగా ఈ బాంబ్ బెదిరింపు ఈ-మెయిల్స్ ఆగడం లేదు. తాజాగా మూడోరోజు కూడా బాంబ్ బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. ఉగ్రవాద సంస్థలు మెయిల్స్ పంపినట్లు పోలీసులు తెలిపారు. జాఫర్ సాదిక్ పేరుతో మెయిల్స్ వచ్చినట్లు చెప్పారు. బాంబ్ బెదిరింపు మెయిల్స్ వచ్చిన హొటల్స్ లో పోలీసులు, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. అలాగే తిరుపతి కేటీ రోడ్డులోని ఆలయానికి కూడా బాంబు బెదిరింపు మెయిల్ వచ్చినట్లు సమాచారం.

మూడు హొటళ్లకు...

గత రెండు రోజుల క్రితం తిరుపతిలోని పలు హొటళ్లకు వరుస బాంబ్ బెదిరింపులు వచ్చాయి. గురువారం లీలామహల్ సెంటర్‌లోని 3 హొటల్స్‌కు, రామానుజ కూడలిలోని మరో హొటల్‌కు ఫేక్ బాంబు బెదిరింపుల రాగా పోలీసులు అప్రమత్తమయ్యారు. అలాగే కపిల తీర్థం దగ్గర్లోని రాజ్‌పార్క్ హొటల్‌ను పేల్చేస్తామంటూ మెయిల్ ద్వారా బెదిరింపులు పంపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు హొటల్లో తనికీ చేయగా ఎక్కడా పేలుడు పదార్థాలు దొరకలేదు. బాంబులు లేవని తేల్చడంతో జనాలు ఊపిరి పీలుచుకున్నారు. ఇలా పలు సార్లు ఫేక్ బాంబు ఇలా బెదిరింపులు రావడంతో.. దీని వెనుక ఎవరున్నారు? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా తాజాగా మూడోసారి కూడా బాంబ్ బెదిరింపులు రావడంతో అక్కడి ప్రజలతో పాటు శ్రీవారిని దర్శించుకోడానికి వచ్చిన భక్తుల్లో ఆందోళన నెలకొంది.

అయితే ఇటీవలే తమిళనాడులో ఉగ్రవాది జాఫర్ సాదిక్ కు జైలు శిక్ష పడింది. ఆ శిక్ష పడేందుకు ప్రభుత్వం తరుపున తమిళనాడు సీఎం స్టాలిన్ సహకారం అందించారు. సీఎం కుటుంబంతో పాటు తమిళనాడులోని కొన్ని స్కూళ్లలో పేలుళ్లకు ఐఎస్ఐ పూనుకొంది. అని మెయిల్ లో పేర్కొన్నారు. అందులో భాగంగా తిరుపతిలోని నాలుగు ప్రైవేట్ హొటళ్లను పేల్చివేస్తామని హెచ్చరించారు. దీంతో వెంటనే అప్రమత్తం అయిన పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఎక్కడా పేలుడు పదార్థాలు లేవని నిర్ధారించుకుని ఊపిరి పీల్చుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 1న జిల్లాకు సీఎం రాక?

**కంచిలి: అంపురం వద్ద అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే అశోక్**

**- సిక్కోలు నుంచే ఉచిత గ్యాస్ పంపిణీకి శ్రీకారం**

**- స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే అశోక్, అధికారులు**

**సోంపేట/ కంచిలి, అక్టోబరు 27:** కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారిగా సీఎం చంద్రబాబు నాయుడు నవంబరు 1న జిల్లాకు రానున్నట్టు విశ్వసనీయ సమాచారం. సిక్కోలు నుంచే ఉచిత గ్యాస్ పంపిణీకి శ్రీకారం చుట్టనున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటించ నున్నట్టు ఎమ్మెల్యే బెందాళం అశోక్ తెలిపారు. ఈ మేరకు సీఎం పర్య టన సభాస్థలి, హెలీప్యాడ్ కోసం స్థల పరిశీలన చేశారు. ఆదివారం రాత్రి సోంపేటలోని జూనియర్ కళాశాల మైదానం, కొర్లాం ప్రాంతాల తోపాటు.. కంచిలి మండలం మఖరాంపురం, అంపురంలో స్థలాన్ని ఎమ్మెల్యే అశోక్, అధికారులు పరిశీలించారు. సీఎం పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. కార్యక్రమంలో సోంపేట సీఐ మంగరాజు, కూటమి నేత లు మాదిన రామారావు, తమరాల శోభన్ తదితరులు ఉన్నారు. ఇది లా ఉండగా.. సీఎం పర్యటనకు సంబంధించి అధికారికంగా షెడ్యూల్ ఖరారు కావాల్సి ఉంది.



## 'డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్'తో తస్మాత్ జాగ్రత్త.. దేశ ప్రజలను హెచ్చరించిన ప్రధాని మోదీ..

ఈ ఆడియో క్లిప్‌ను ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ.. "ఈ ఆడియో కేవలం సమాచారం కోసం కాదు. ఇది వినోదం ఆడియో కాదు.. ఇది తీవ్ర ఆందోళన కలిగించేది. మీరు ఇప్పుడే విన్న సంభాషణ డిజిటల్ అరెస్ట్ మోసానికి సంబంధించినది. ఈ సంభాషణలో బాధితుడు మోసగాడి మధ్య జరుగుతుంది. ఈ మోసగాళ్లు ఫోన్ కాల్స్ చేస్తారని, కొన్నిసార్లు పోలీసు అధికారులు, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ), నార్కోటిక్స్, కొన్నిసార్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) అధికారులుగా నమ్మించి మోసగించారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

ఇలాంటి వారిపట్ల చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఈ మోసాల ముఠాలు ఎలా పని చేస్తాయి.. ఈ ప్రమాదకరమైన గేమ్ ఏంటి అనేది కూడా ప్రధాని మోదీ వివరించారు. ఈ డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ భద్రతకు సంబంధించి మూడు ముఖ్యమైన దశలను ఆయన హైలెట్ చేశారు.

ముందుగా.. సైబర్ నేరగాళ్లు.. మీ వ్యక్తిగత సమాచారాన్ని మొత్తం సేకరిస్తారు. భయానిక వాతావరణాన్ని సృష్టించడం.. యూనిఫాం, ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు, చట్టపరమైన విభాగాలు, ఫోన్‌లో మిమ్మల్ని ఎంతగానో భయపెడతాయి. ఇప్పుడే నిర్ణయించుకోవాలి.. లేకుంటే మిమ్మల్ని అరెస్టు చేస్తారు బాధితురాలిపై మానసిక ఒత్తిడిని సృష్టించి భయపడతారు" అని ప్రధాని మోదీ వివరించారు.

**డిజిటల్ భద్రతకు మూడు దశలివే :**

డిజిటల్ భద్రతకు సంబంధించిన మూడు దశలను ప్రధాని మోదీ వివరించారు. స్టాప్, థింక్, టేక్ యాక్షన్ అనే ఈ మూడు దశల గురించి తెలియజేశారు.

స్టాప్ : "మీకు కాల్ వచ్చిన వెంటనే ఆపివేయండి. భయపడకండి.. ప్రశాంతంగా ఉండండి. తొందరపాటు చర్యలు తీసుకోకండి. మీ వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వకండి. వీలైతే స్క్రీన్‌షాట్ తీసుకోండి. కాల్ తప్పనిసరిగా రికార్డ్ చేయండి" అని ప్రధాని అన్నారు.

థింక్ : "ఏ ప్రభుత్వ సంస్థ కూడా మిమ్మల్ని ఇలా ఫోన్‌లో బెదిరించదు. ఇలాంటి వీడియో కాల్‌పై విచారించదు లేదా డబ్బు డిమాండ్ చేయదు. మీకు భయంగా అనిపిస్తే.. ఏదో తప్పు జరిగిందని తెలుసుకోండి."

టేక్ యాక్షన్ : "జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ 1930కి డయల్ చేయండి. (%ఎఎవతీఎతీఅవ.ౖశీఙ.అఅ%)లో రిపోర్టు చేయండి. కుటుంబ సభ్యులకు, పోలీసులకు తెలియజేయండి. సాక్ష్యాలను భద్రపరచండి. '%హాశీజూ%' ఆపై 'థింక్', ఆపై 'టేక్ యాక్షన్' తీసుకోండి. ఈ మూడు దశలు మీ డిజిటల్ భద్రతకు రక్షణగా మారతాయి.

**అందరూ జాగ్రత్త వహించాలి :**

ప్రతి తరగతి, వయస్సు వర్గాలకు చెందిన ప్రజలు "డిజిటల్ అరెస్టు"కు గురవుతారని ప్రధాన మంత్రి హెచ్చరించారు. "మీరు అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. ఇతరులు కూడా అర్థం చేసుకోవడం కూడా అంతే ముఖ్యం" అని ఆయన అన్నారు. ఫోన్ కాల్ లేదా వీడియో కాల్ ద్వారా ఏ దర్యాప్తు సంస్థ కూడా ఇలా విచారించదని మీరు తెలుసుకోవాలని మోదీ అన్నారు. చట్టంలో డిజిటల్ అరెస్ట్ లాంటి వ్యవస్థ లేదని ప్రధాని హెచ్చరించారు. ఇది కేవలం మోసం, అబద్ధం మాత్రమేనన్నారు.

# పరిహారం జాబితాలో ఇళ్లు మాయం!

**కివ్వాక గ్రామంలో జాబితాలో ఇళ్లు గల్లంతైన 3వ వార్డు నిర్వాసితులను వెంటాడుతున్న వైసీపీ ప్రభుత్వం తప్పిదాలు న్యాయం చేయాలంటూ బాధితుల వేడుకోలు**

**కుక్కునూరు, అక్టోబరు 27 :** పోలవరం నిర్వాసితులకు భరోసా లేకుండా పోయింది. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు వారిని వెంటాడుతున్నాయి. 2014 19 టీడీపీ ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు సర్వేలో భాగంగా ముంపు గ్రామాల్లోని నిర్వా సితులను గుర్తించి వ్యక్తిగత పునరావాస పరిహా రం జాబితాలను, ముంపునకు గురవుతున్న ఇళ్లను సర్వే చేసి వాటి విలువను లెక్కగట్టి పరి హారం అందించనున్న ఇళ్ల జాబితాను ప్రకటిం చారు. అయితే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పలు గ్రామాల్లో ఇళ్ల పరిహారం జాబితాలో వంద లాది మంది నిర్వాసితుల ఇళ్లు గల్లంతయ్యాయి. వ్యక్తిగత పునరావాస పరిహారం జాబితాలో తమ పేర్లు ఉన్నప్పుడు, జాబితాలో మా ఇళ్లు ఎందుకు గల్లంతయ్యాయని నిర్వాసితులు ప్రశ్నించారు. దీంతో అప్పటి అధికారులు తప్పును సరిదిద్దుకు నేందుకు పలు గ్రామాల్లో గ్రామసభలు నిర్వ హించారు. నిర్వాసితులంతా తమగోడును అధి కారుల ముందు వినిపించి పరిహారానికి సంబంధించి జరిగిన అవార్డు పాస్ కార్యక్రమా లను అడ్డుకున్నారు. నిర్వాసితులంతా ఉన్నతాధి కారులను, ప్రజా ప్రతినిధులను కలిసి తమ గోడును వినిపిం చారు. అయినా వారి ఇళ్లు తిరిగి పరిహారం జాబితాలో చోటు చేసుకోలేదు.



**140 ఇళ్లను తొలగించి ..**

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా 41.15 కాంటూరు లెవెల్‌లో ఉన్న గ్రామాల్లోని నిర్వాసితులకు వ్యక్తిగత పునరావాస పరి హారం, ముంపునకు గురవుతున్న ఇళ్లకు పరిహారం అం దించేందుకు కూటమి ప్రభుత్వం ఇటీవల పున రావాస ప్రక్రియను వేగవంతం చేసింది. వేలేరు పాడు మండలం జగన్నా?థపురంలో ప్రస్తుతం 330 ఇళ్లు ఉండగా 140 మంది నిర్వాసితుల ఇళ్ల పేర్లు జాబితాలో లేవు. 2017లో టీడీపీ ప్రభు త్వం ఉన్నప్పుడు అధికారులు జరిపిన ఎస్ఈ ఎస్ డేటాలో, డీడీ (డ్రాఫ్ట్ డిక్లరేషన్) అవార్డు విచారణలోనూ 330 పేర్లు ఉండగా అవార్డు కూడా పాస్ చేశారు. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 330 ఇళ్లకు 140 ఇళ్లు గల్లంతయ్యాయి. ఇటీవల కూటమి ప్రభుత్వంలో 140 మంది పేర్లు తొలగించి ఇళ్ల పరిహారానికి అవార్డు పాస్ చేశారని బాధిత నిర్వాసితులు ఆం దోళన చెందుతున్నారు. కుక్కునూరు మండలం లోని కుక్కునూరు%-%ఏ బ్లాక్‌లో దాదాపు 130 మంది ఇళ్లు జాబితాలో గల్లంతయ్యాయి. కివ్వాక లో 495 మంది వ్యక్తిగత పునరావాస పరిహారం జాబితాలో ఉన్నారు. 411 ఇళ్లు ఉండగా ఇందులో 110 ఇళ్లు గల్లంతయ్యాయి. ఆ గ్రామంలోని 3వ వార్డులో ఉన్న ఇళ్లు ఎక్కువగా గల్లంతైనట్లు స్థానికులు చెబుతున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

**నిర్వాసితులకు న్యాయం చేయాలి**

గతంలోని టీడీపీ ప్రభుత్వం హయాంలో గ్రామంలో ముంపునకు గురవుతున్న ఇళ్లు ఉన్నాయి. అనంతరం వైసీపీ ప్రభుత్వంలో 110 ఇళ్ల పేర్లు గల్లతయ్యాయి. అధి కారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వమైన మాకు న్యాయం చేస్తుందని ఆశిస్తున్నాం.

# నిధులున్నా నిష్ప్రయోజనం

**గత ప్రభుత్వ హయాంలో మంజూరు**

**అస్తవ్యస్తంగా దారులు**

**అవస్థ పడుతున్న ప్రజలు**

**పట్టించుకోని అధికారులు**

**యాచారం, అక్టోబరు 27 :** గత ప్రభుత్వం రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించినా పనులు ముందుకు సాగడం లేదు. యాచారం మండలంలోని కొత్తపల్లి- మాల్, కొత్తపల్లి-నాగిల్ల, నజ్దిక్‌సింగారం- అయ్యవారిగూడ మధ్య ఉన్న రోడ్లు అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సాధారణ ఎన్నికలకు ఏడాది ముందు అప్పటి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి రోడ్ల మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయించారు. కొత్తపల్లి నుంచి మాల్ రోడ్డు మరమ్మతుకు రూ.3కోట్ల 50లక్షలు, కొత్తపల్లి నుంచి నాగిల్ల రహదారి పనులకు రూ.3కోట్లు, నజ్దిక్‌సింగారం నుంచి అయ్యవారిగూడ గ్రామాల మధ్య ఉన్న రోడ్డు మరమ్మతుకు రూ.28లక్షల నిధులు కేటాయించారు. పది రోజుల్లో పనులు పూర్తి చేయాలని అప్పట్లో ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కానీ ఇప్పటివరకు పూర్తికాలేదు. కొత్తపల్లి నుంచి మాల్ గ్రామాల మధ్యన రెండు చోట్ల కల్వర్టులు నిర్మించాల్సి ఉంది. గోతులు తీసి కంకర వేసి వదిలేశారు. రోడ్డు అధ్వానంగా ఉండటంతో కొత్తపల్లి గ్రామస్తులు తక్కళ్లపల్లి గేటు మీదుగా మాల్ చేరుకుంటున్నారు. ఈ రహదారిపై రెండుచోట్ల సీసీ రోడ్డు కూడా వేయాల్సి ఉంది. కొత్తపల్లి నుంచి నాగిల్ల రహదారి పనులు అర్ధంతరంగా ఆగిపోయాయి. అయ్యవారిగూడ నుంచి నజ్దిక్‌సింగారం గ్రామాల మధ్య కిలోమీటర్‌న్నర మేర మట్టి రోడ్డు పూర్తిగా పాడైపోయింది. నల్లవెల్లి నుంచి మంతన్‌గౌరెల్లి వరకు బీటీ రోడ్డు వేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఇరుగ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



**నిధుల మళ్లింపు?**

గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో రోడ్లకు మరమ్మతులు చేయడం ఇష్టం లేకనే కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా పనులు చేయడం లేదని ఆయా గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. పంచాయతీరాజ్ శాఖలో నిధులు లేకపోవడంతో పనులు చేయడం లేదనే విమర్శలూ ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన కోట్లాది రూపాయల నిధులు ఇతర శాఖలకు మళ్లించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కలెక్టర్ శశాంక కల్పించుకొని రోడ్ల మరమ్మతు పనులు పూర్తయ్యేలా చూడాలని కోరుతున్నారు.

**రోడ్డు ఇంకెప్పుడు పూర్తి చేస్తారు**

కొత్తపల్లి మాల్ గ్రామాల మధ్య చాలాకాలంగా రోడ్డు మరమ్మతు పనులు ఆగిపోయాయి. ఏడాది కావస్తున్నా ఎప్పుడు పూర్తి చేస్తారో తెలియడం లేదు. రోడ్డు బాగలేకపోవడంతో 9కిలోమీటర్లు చుట్టూ తిరిగి మాల్‌కు చేరుకుంటున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ఆగిపోయిన రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలి

# ప్రజా ఉద్యమాల సారథి సీపీఐ

**మాట్లాడుతున్న జేవీ సత్యనారాయణమూర్తి**

**రాష్ట్ర సహాయ కార్యదర్శి కేవీ సత్యనారాయణ మూర్తి**

**ఓర్వకల్లు, అక్టోబరు 27 :** సీపీఐ నిరంతరం ప్రజా ఉద్యమాల సారథి సీపీఐ అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి అన్నారు. ఆదివారం ఓర్వకల్లు గ్రామ సమీపాన గల ఏరో-1 హొటల్‌లో కర్నూలు నగర సీపీఐ రాజకీయ సిద్ధాంతిక శిక్షణా తరగతులు ఆదివారం ముగిశాయి. సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ 1925 డిసెంబరు 6న భార త కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో పురుడు పోసుకుని సంపూ ర్ణ స్వాతంత్ర్యం కావాలని తీర్మానించిన ఏకైక పార్టీ సీపీఐ అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. దేశ సంపదను ప్రజలకు తిరిగి పంపిణీ చేయ డం కోసం సీపీఐ ఉద్యమాలను చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ దర్శి సంఘం సభ్యు లు రామచంద్రయ్య రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, మండల కార్యదర్శి ఆవుల రమేష్, నగర కార్యవర్గ సభ్యులు గిడ్డమ్మ, మల్లన్న, బీసన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నంద్యాల జిల్లా అయ్యప్ప స్వాములకు రైల్వే శాఖ శుభవార్త

## నంద్యాల మీదుగా శబరిమలకు 4 ప్రత్యేక రైళ్ళు

## - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 27 .పల్లె వెలుగు న్యూస్ నంద్యాల జిల్లా అయ్యప్ప దీక్ష స్వాములకు కేంద్ర రైల్వే శాఖ శుభ వార్త చెప్పినట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.ఆదివారం నంద్యాలలో ఎంపీ శబరి మాట్లాడుతూ కేరళ రాష్ట్రం శబరిమల పుణ్యక్షేత్రంకు నంద్యాల ప్రాంతం నుంచి వెళ్లే వేలాది మంది అయ్యప్ప దీక్ష స్వామి భక్తుల సౌకర్యార్థం నంద్యాల మీదుగా 4 ప్రత్యేక రైళ్లను నడిపేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ ను తాను కోరగా ఆయన అంగీకరించినట్లు ఎంపీ శబరి తెలిపారు. శబరిమలలోని అయ్యప్ప స్వామి దర్శనం, ఇరుముడులు సమర్పించేందుకు వెళ్లే నంద్యాల జిల్లా అయ్యప్ప స్వాములను దృష్టిలో పెట్టుకొని కేంద్ర రైల్వే శాఖ మంత్రిని తాను కోరగా 4 ప్రత్యేక రైళ్ళు నంద్యాల మీదుగా శబరిమలకు నడుపనున్నారని, ఈ స్పెషల్ రైళ్ళు నవంబర్ మొదటి వారం నుంచి నడిపేందుకు కేంద్ర రైల్వే శాఖ అనుమతి ఇచ్చిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

# టిడిపి లో కార్యకర్తలకు తగిన గుర్తింపు.

## సభ్యత్వ నమోదును ప్రారభించిన మంత్రి సవిత



అనంతపురం చీప్ బ్యూరో అక్టోబర్ 27 పల్లె వెలుగు న్యూస్ దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీల్లో లేనివిధంగా టిడిపి లో క్రియాశీలక కార్యకర్తలను గుర్తింపు ఎల్లప్పుడూ వుంటుందని మంత్రి సవిత పేర్కొన్నారు. పెనుకొండ టిడిపి కార్యాలయంలో పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గం టిడిపి కి కంచు కోట గా పేర్కొన్నారు.. ప్రతీ ఒక్కరూ టిడిపి సభ్యత్వ నమోదు లో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. నా గెలుపు ఫలితాల వెనక కార్యకర్తల కష్టం వుందన్నారు. సుశిక్షితులైన కార్యకర్తలే తనకు ఆస్తి పాస్తులని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు అవహా కల్పించాలని కోరారు. సభ్యత్వం రికార్డు స్థాయి లో వుండాలని ఆకాంక్షించారు.

నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి, 100 రూపాయలతో రెండు సంవత్సరాల సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5 లక్షలు రూపాయలు కుటుంబ సభ్యుల అవసరాల కోసం ప్రమాద బీమా వస్తుందని మంత్రి సవితమ్మ తెలిపారు. నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలకు అభిమానులకు సానుభూతిపరులకు పార్టీ సభ్యత్వ నమోదు పై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. టిడిపి సభ్యుల సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొల్ల కుంట అంజినప్ప మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఇతరులు పాల్గొన్నారు.



# నేడు పిజిఆర్ఎస్ ద్వారా ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా,



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 27 . పల్లె వెలుగు న్యూస్ ఈ నెల 28వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పి జి ఆర్ ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 28వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డోన్ రూరల్ పరిదిలో కొచ్చెరువు గ్రామం లో కార్డన్ సెర్చ్

**గ్రామంలో ఎలాంటి అసాంఘిక ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా ముందస్తు చర్యగా కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహణ**

**గ్రామంలో దేవర జరిపించుటకు ఏకాభిప్రాయం కుదరమందున అనుమానిత ప్రాంతాలు, అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో విస్తృత సోదాలు.**

**డోన్ డిఎస్పి శ్రీనివాసులు**

డోన్, పల్లె వెలుగు న్యూస్ అక్టోబర్ 27 నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు డోన్ డి.ఎస్.పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నివారణే లక్ష్యంగా డోన్ సబ్ డివిజన్ పోలీసులు ప్రత్యేక దృష్టి ఉంచి కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సంధర్భంగా డోన్ డీస్పీ శ్రీనివాసులు డోన్ టౌన్ మరియు రూరల్ ఇన్స్పెక్టర్లు సీఎం రాకేష్ , ఇంతియాజ్ భాష,సబ్ ఇన్స్పెక్టర్ మమత %ఖ=%  టీం సిబ్బంది స్థానిక పోలీసులు బృందాలుగా ఏర్పడి నేడు తెల్లవారుజామున డోన్ రూరల్ పోలీసు స్టేషన్ పరిదిలోని కొచ్చెరువు గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. గ్రామంలో దేవర జరగనున్న నేపథ్యంలో ఏకాభిప్రాయం కుదరనందున పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపడుతూ విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది.



ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరంకొనసాగుతుంటాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డోన్ డిఎస్పితో పాటు డోన్ టౌన్ రూరల్ పోలీస్ స్టేషన్ ల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయం ప్రయోజనాలపై అవగాహన సదస్సు

## రైతన్నలకు వరప్రదాయిని సేంద్రియ ఎరువులు



అనంతపురం ప్రతినిధి అక్టోబర్ 27 పల్లె వెలుగు న్యూస్ సేంద్రియ ఎరువులు తద్వారా వాటి ప్రయోజనాలపై రైతన్నలకు అవగాహన సదస్సును వినూత్న ఆగ్రోటిక్ ఎల్.ఎల్. పి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం జిల్లా తాడిపత్రి మండల పరిధిలోని కొండేపల్లి గ్రామంలో వినూత్న ఆగ్రోటిక్ మార్కెటింగ్ డెవలప్మెంట్ అధికారి బిల్లా రాజేష్ యాదవ్, ఎండిఓ, ఏ ఎస్ ఎం. చిన్న కేశవ ఎస్ ఓ .ఉదయ్ కుమార్ రెడ్డి, ఎఫ్ ఏ కిరణ్ లు రైతన్నలకు అవగాహన సదస్సును కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సులో వారు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం రకాలు ప్రయోజనాలు ప్రాముఖ్యతపై అలాగే పలు మిశ్రమ పంటలు సాగు చేయుట సేంద్రీయ వ్యవసాయంలో మిశ్రమ పంట విధానం ,పద్ధతులు, సేంద్రియ ఎరువులు వాడటం వల్ల కలుగు లాభాల గురించి వారు వివరించారు. సాంప్రదాయ వ్యవసాయంతో పోలిస్తే సేంద్రియ వ్యవసాయం తక్కువ పురుగుమందులను ఉపయోగిస్తుందన్నారు. నేల కోతను తగ్గిస్తుంది భూగర్భ జలాలు మరియు ఉపరితల నీటిలో నైట్రేట్ లీచ్ ను తగ్గిస్తుందన్నారు. ఈ ప్రయోజనాలను రైతన్నలు పాటిస్తే పంటల అధికదిగుబడులు సాధించవచ్చున్నారు.

వినూత్న ఆగ్రోటిక్ ఎల్ ఎల్ పి సంస్థ రైతు సోదరులకు గత 14 సంవత్సరాలుగా నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అధిక దిగుబడులు సాధించేలా కృషి చేస్తున్నారని తెలిపారు మా యొక్క ఉత్పత్తులైన సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్- 22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తున్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# డోన్ రూరల్ పోలీసు స్టేషన్ పరిదిలో కొచ్చెరువు గ్రామం లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్

## -డోన్ డిఎస్పి శ్రీనివాసులు



డోన్ . అక్టోబర్ 27 .పల్లె వెలుగు న్యూస్ నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు డోన్ డి.ఎస్.పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నివారణే లక్ష్యంగా డోన్ సబ్ డివిజన్ పోలీసులు ప్రత్యేక దృష్టి ఉంచి కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సంధర్భంగా డోన్ డి.ఎస్.పి శ్రీనివాసులు డోన్ టౌన్ మరియు రూరల్ ఇన్స్పెక్టర్లు సిఎం రాకేష్ , ఇంతియాజ్ భాష ,సబ్ ఇన్స్పెక్టర్ మమత క్విఅర్టి టీం సిబ్బంది స్థానిక పోలీసులు బృందాలుగా ఏర్పడి నేడు తెల్లవారుజామున డోన్ రూరల్ పోలీసు స్టేషన్ పరిదిలోని కొచ్చెరువు గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. గ్రామంలో దేవర జరగనున్న నేపథ్యంలో ఏకాభిప్రాయం కుదరనందున పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపడుతూ విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డోన్ డిఎస్పి తో పాటు డోన్ టౌన్ రూరల్ పోలీస్ స్టేషన్ ల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# నంద్యాల జిల్లాలో పలు ప్రాంతాలలో ఏకకాలంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్

## -అసాంఘిక,సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 27 ..పల్లె వెలుగు న్యూస్ ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నేర నివారణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి ఉంచి క్రింద తెలిపిన పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.

కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన ప్రదేశాలులి

డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొచ్చేరువు గ్రామం ,ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్ సిరివెళ్ల పోలీసు స్టేషన్ పరిదిలోని మహదేవపురం గ్రామం

నంద్యాల తాలూకా రూరల్ పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో ,నందికొట్కూర్ రూరల్ పవన్ పాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్కాల గ్రామంలో ,రేవనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద కొప్పెర్ల గ్రామంలో అనుమానితులు నేరచరిత్ర గలవారి ఇళ్లలో ఏకకాలంలో కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన ధ్రువపత్రాలు లేని 43 మోటర్ సైకిళ్లను సీజ్ చేయడంతో పాటు గ్రామస్తులతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.ఈ విధంగా కార్డెన్ సర్చ్ ఆపరేషన్ చేయడం వలన పట్టణాలలో గ్రామాలలో ఎలాంటి నేరాలు జరగకుండా ఉంటాయని నేరాలు చేసిన వారిని పోలీసులు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరని ప్రజలు తెలియజేస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.









# టీడీపీతోనే ముస్లిం మైనారిటిల రక్షణ

**ఉర్దూను రెండవ అధికారిక బాషగా చేసిన ఘనత సీఎం చంద్రబాబుదే నంద్యాలలో ఉర్దూ కేంద్రియ విద్యాలయం కోసం కృషి చేస్తా**

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 27 .పల్లె వెలుగు న్యూస్ ):తెలుగుదేశం పాలనలోనే ముస్లిం మైనారటిలకు రక్షణ అని, ఉర్దూను రెండవ అధికారిక భాష గా చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే దక్కిందని, మీ అందరి సహకారంతో నంద్యాలలో ఉర్దూ కేంద్రియ విద్యాలయం కోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాడుతానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఆదివారం నంద్యాల పట్టణంలోని నేషనల్ పి జి కళాశాల ఆవరణలో ఆల్ మైనారటీ ఎంప్లాయిస్ వెల్ ఫెర్ అసోసియేషన్ ( ఆల్ మేవా ) వ్యవస్థాపకులు సయ్యద్ ఉసెన్ అధ్యక్షతన జిల్లా వార్షిక మహాసభ జరిగింది. ఈ మహాసభకు రాష్ట్ర ముస్లిం మైనారటి సంక్షేమ శాఖ, న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ గత వైసీపీ ఇదేళ్ళ పాలనలో ముస్లిం మైనారటిలకు రక్షణ కరువైందని, సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వ పాలనలో ముస్లింలకు రక్షణ ఉంటుందన్నారు. కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేసింది చంద్రబాబు పాలనలోనే అని వాటిని పూర్తిగా జగన్ గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఉర్దూ స్కూల్లు, కళాశాలను పట్టించుకోలేదని ఆమె విమర్శించారు. ఉర్దూ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తానని, ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కొనసాగించాలని ఎంపీ విన్నవించారు. ముస్లిం ఉద్యోగులకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని, నంద్యాల ఎమ్మెల్యే, రాష్ట్ర ముస్లిం మైనారటి సంక్షేమ శాఖ మంత్రి గా ఎన్ ఎం డి ఫరూక్ ఉండడం అదృష్టం అన్నారు. మా నాన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎప్పుడు చెప్పేవారని, భారతదేశం లౌకిక దేశం అని, అన్ని మతాలను గౌరవించినప్పుడే దేశం పురోగతి సాధిస్తుందని చెప్పారాని గుర్తు చేసుకున్నారు.నేను హిందువు అయినా ఇతర మతాలను గౌరవించడం తాను నేర్చుకున్న విద్య అని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు.

నంద్యాల ఎంపీగా భారీ మెజారిటీతో మీరు నన్ను గెలిపించారని, మీ రుణం తీర్చుకునేందుకు, మీ హక్కులు కాపాడుతూ, ముస్లింల అభివృద్ధి పాటుపడతానని ఆమె చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఆల్ మేరా రాష్ట్ర సలహాదారుడు అబు లైజ్, రాష్ట్ర కార్యదర్శి జానీ బాషా, నూర్ భాషా సంఘం అధ్యక్షులు డాక్టర్ బాబన్, జిల్లా కార్యదర్శి సలీమ్, జిల్లా గౌరవాధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ బాషా, ముస్లిం జె ఏ సి గౌరవాధ్యక్షులు అబ్దుల్ సమద్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో లయన్స్ సేవా సంస్థ ప్రాంతీయ సమావేశం




నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 27 .పల్లె వెలుగు న్యూస్ :నంద్యాల లో ఆదివారం స్థానిక జె వి సి ఫంక్షన్ హాల్ లో నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ల ప్రాంతీయ సమావేశం, సేవా కార్యక్రమాల పై కార్య శాల నిర్వహించారు.లయన్స్ సేవా సంస్థ జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రాంతీయ చైర్మన్ డాక్టర్ రాహుల్, ఐ ఎం ఎ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతు లయన్స్ సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని, సేవా తత్పరత కల వ్యక్తులను గుర్తించి లయన్స్ సేవా సంస్థ లో సభ్యులు గా చేర్పించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని కోరారు.నంద్యాల, బెతెంచర్ల, డోన్ లయన్స్ క్లబ్ నాయకులు, సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో సేవా తత్పరత గురించి డాక్టర్ గెలివి సహదేవుడు, నాయకత్వ లక్షణాల గురించి డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ సేవా సంస్థ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి డాక్టర్ రాహుల్, సేవా కార్యక్రమాల నివేదిక సమర్పించే విధానం గురించి రవి ప్రకాష్, అంతర్జాతీయ లయన్స్ ఫౌండేషన్ కార్యక్రమాల పై భవనాశి నాగ మహేష్, నూతన సభ్యత్వం పెంచడానికి చేపట్టాల్సిన చర్యలపై పెసల శ్రీకాంత్ ఉపన్యసించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ళ నాగ రాజు, బేతంచర్ల అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్ రెడ్డి,రాఘవేంద్ర రాజు, కోశాధికారి మనోహర్ రెడ్డి , నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్న వ్యాపారస్తుల ప్రయోజనాలు సానుకూల దృక్పథం తో పరిశీలిస్తాం

**-మంత్రి ఫరూక్**



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 27 . పల్లె వెలుగు న్యూస్ ):నంద్యాలలో చిరు వ్యాపారస్తులు, వీధి వ్యాపారస్తుల సమస్యలు సానుకూల దృక్పథంతో పరిశీలించి వారి జీవనోపాధి దెబ్బతినకుండా ప్రయోజనాలు కాపాడుతామని మంత్రి ఫరూక్ అన్నారు.నంద్యాల చిన్న ,వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ ను కలిసి కేంద్ర వీధి వ్యాపారస్తుల జీవనోపాధి రక్షణ చట్టం 2014 ( స్ట్రీట్ వెండర్స్ ప్రొటెక్షన్ ఆఫ్ లైవ్లీ హుడ్ %డ% రేగ్యులేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండింగ్ యాక్ట్ 2014) ప్రతిని అందజేసి చిన్న వ్యాపారస్తులు, వీధి వ్యాపారస్తుల ప్రయోజనాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ చట్ట పరిధిలో టౌన్ వెండిగ్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.

మంత్రి ఫరూక్ స్పందిస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా, అదే సమయంలో చిరు,వీధి వ్యాపారస్తుల జీవనోపాధి దెబ్బతినకుండా వారి ప్రయోజనాలను కాపాడడానికి సానుకూల దృక్పథంతో సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా చిన్న ,వీధి వ్యాపారస్తులు కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా తమ వ్యాపారాలు నిర్వహించుకోవాల్సిన బాధ్యత వారి మీద ఉందన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రికి చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం తరపున డాక్టర్ రవి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

# సర్దుబాటు పేరుతో విద్యుత్ చార్జీలు పెంచడాన్ని వ్యతిరేకించండి



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 27 . పల్లె వెలుగు న్యూస్ గతంలో ప్రతిపక్షంలో ఉన్న టిడిపి. అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలు అధికంగా మోపి ఇబ్బంది పెడుతుంది అని మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలపై విద్యుత్ భారాలు మోపమని దొంగ హామీలు ఇచ్చి ప్రభుత్వం లోకి వచ్చిన ఐదు నెలలకే ప్రజలపై( ట్రూ అప్ )చార్జీల పేరుతో విద్యుత్ భారాలను మోపడం సిగ్గుచేటని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వాడుకున్న విద్యుత్తుపై ఇప్పుడు కరెంటు చార్జీలు పెంచితే బాడుగ ఇండ్లలో ఉండి ఇల్లు కాళీ చేసి పోయినవారు. మరణించిన వారు. ఇప్పుడు ఉన్నవారు. కరెంట్ బిల్లులు ఎవరు చెల్లించాలని అన్నారు. గత ప్రభుత్వంలో వాడుకున్న విద్యుత్తుపై ఇంధన కొనుగోలు సర్దుబాటు ట్రూ ఆఫ్ పేరుతో 6075 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గత విద్యుత్ ఉద్యమాలను దృష్టిలో పెట్టుకుని ప్రజల లో తిరుగుబాటు రాకమునుపే ట్రూ ఆఫ్ పేరుతో వేసే విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని అన్నారు.

# జాబ్ మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలి

**-రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్**



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 27 .పల్లె వెలుగు న్యూస్ ):నంద్యాల నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కల్పించాలానే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నంద్యాల బొమ్మల సత్రం ఆర్ట్స్ కాలేజ్ నందు నవంబర్ 1 వ తేదీ ఉదయం 9 గంటలకు నిర్వహించబోయే జాబ్ మేళా గోడపత్రికను రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ చేతులా మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నిరుద్యోగ యువతి యువకులు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకొని ఉద్యోగం పొంది తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , డిస్ట్రిక్ట్ స్కిల్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ మస్తాన్వలి , 36వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతీ ప్రసాద్ , మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ , చాబోలు ఇలియాస్ , అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# విమాన ప్రయాణం చేసే అయ్యప్ప భక్తులకు కేంద్రం గుడ్ న్యూస్

విమానాల ద్వారా శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే దీక్షా స్వాములకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. రాష్ట్రానికి చెందిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్‌నాయుడు ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. ఇరుముడితో శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం పౌర విమానయాన శాఖ ద్వారా నిబంధనలు సడలించడం జరిగిందని ఆయన తెలిపారు.

సెక్యూరిటీ స్కానింగ్ అనంతరం భక్తులు పవిత్రమైన ఇరుముడితో నేరుగా విమాన క్యాబిన్‌లోనే ప్రయాణించవచ్చని ఆయన చెప్పారు. మండలం నుంచి మకర జ్యోతి దర్శనం (జనవరి 20) వరకూ కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవడంతో పాటు భద్రతా సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకూ భద్రతా కారణాల రీత్యా ఇరుముడిని వెంట తీసుకెళ్లనిచ్చేవారు కాదు. ఇరుముడిని చెకిన్ బ్యాగేజీలో తరలించే వారు. భక్తుల ఇబ్బందులు తెలుసుకున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ..అయ్యప్ప దీక్షా స్వాముల ఇరుముడికి సంబంధించి నిబంధనలను సడలించారు. ఈ విషయాన్ని మంత్రి తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా వేదికగా వెల్లడించారు. సోషల్ మీడియాలో ఈ ట్వీట్ వైరల్ అయ్యింది. అయ్యప్ప భక్తులు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుకు అభినందనలు తెలియజేస్తున్నారు.







## ఉర్దూను రెండవ అధికారిక బాషగా చేసిన ఘనత సీఎం చంద్రబాబుదే

**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ మరియు న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి**

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 27 . పల్లె వెలుగు న్యూస్ :తెలుగుదేశం పాలనలోనే ముస్లిం మైనారటిలకు రక్షణ అని, ఉర్దూను రెండవ అధికారిక భాష గా చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే దక్కిందని ఆంధ్రప్రదేశ్ మైనార్టీ మరియు న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు.అలాగే మీ అందరి సహకారంతో నంద్యాలలో ఉర్దూ కేంద్రియ విద్యాలయం కోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాడుతానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఆదివారం నంద్యాల పట్టణంలోని నేషనల్ పిజి కళాశాల ఆవరణలో ఆల్ మైనారటీ ఎంప్లాయిస్ వెల్ ఫెర్ అసోసియేషన్ ( ఆల్ మేవా ) వ్యవస్థాపకులు సయ్యద్ ఉసెన్ అధ్యక్షతన జిల్లా వార్షిక మహాసభ జరిగింది. ఈ మహాసభకు రాష్ట్ర ముస్లిం మైనారటి సంక్షేమ శాఖ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత వైసీపీ ఇదేళ్ళ పాలనలో ముస్లిం మైనారటిలకు రక్షణ కరువైందని, సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వ పాలనలో ముస్లింలకు రక్షణ ఉంటుందన్నారు. మైనార్టీలకు ఏ సమస్య వచ్చినా నేను ముందుండి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు . గత టిడిపి పాలనలో ఎన్నో మసీదులకు , ఈద్గాలకు మైనార్టీ శాఖ నుంచి ఎన్నో నిధులు కేటాయించి వాటి అభివృద్ధిని చేశామన్నారు . ఇప్పుడు కూడా ఆ అల్లా దయతో మైనార్టీ శాఖ నంద్యాలకు రావడం చాలా సంతోషమని మైనార్టీ సమస్యలు ఏవి ఉన్న కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేసింది చంద్రబాబు పాలనలోనే అని వాటిని పూర్తిగా జగన్ గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఉర్దూ స్కూల్లు, కళాశాలను పట్టించుకోలేదని ఆమె విమర్శించారు. ఉర్దూ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తానని, ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కొనసాగించాలని ఎంపీ విన్నవించారు. ముస్లిం ఉద్యోగులకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని, నంద్యాల ఎమ్మెల్యే, రాష్ట్ర ముస్లిం మైనారటి సంక్షేమ శాఖ మంత్రి గా ఎన్ ఎం డి ఫరూక్ ఉండడం అదృష్టం అన్నారు. మా నాన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎప్పుడు చెప్పేవారని, భారతదేశం లౌకిక దేశం అని, అన్ని మతాలను గౌరవించినప్పుడే దేశం పురోగతి సాధిస్తుందని చెప్పారాని గుర్తు చేసుకున్నారు.

నేను హిందువు అయినా ఇతర మతాలను గౌరవించడం తాను నేర్చుకున్న విద్య అని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేరా రాష్ట్ర సలహాదారుడు అబు లైజ్, జిల్లా గౌరవాధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.







# సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని చెడు నడత గలవారికి కౌన్సెలింగ్

**-ప్రజాశాంతికి భంగం కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 27 . పల్లె వెలుగు న్యూస్ :నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు శాంతిభద్రతల పరిరక్షణ, నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నేడు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలో నివసిస్తున్న హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులను (రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు) సంబంధిత పోలీసు అధికారులు స్టేషనుకు పిలిచి, సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్ ఇచ్చారు. వారు ప్రస్తుతం జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.నిరంతరం మీ కదలికలపై నిఘా ఉంచడం జరుగుతుందని పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హిస్టరీ షీట్లు కలిగిన వారిని సంబంధిత పోలీసు అధికారులు హెచ్చరించారు.

# మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయండి.

**కెవి రమణ మాదిగ.**

**ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు.**

నందికొట్కూర్ అక్టోబర్ 27పల్లె వెలుగు న్యూస్ నవంబర్ 5వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లా నందు నిర్వహించే ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాదిగ జాతి ఆత్మబంధువు మందకృష్ణ మాదిగ విచ్చేయుచున్నారని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, నందికొట్కూరు మండల ఇంచార్జ్ కె.వి రమణ మాదిగ తెలియజేశారు. ఆదివారం పట్టణంలో నవంబర్ 5న జిల్లా సదస్సుకు మందకృష్ణ మాదిగ పర్యటన విజయవంతం పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కె.వి.రమణ మాదిగ మాట్లాడుతూ మాదిగప్రజల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ నెరవేర్చిన మాదిగ మాదిగ ఉపకులాల ఆరాధ్యుడు మందకృష్ణ మాదిగ అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలకు పరిమితం చేసిన నేపథ్యంలో రాష్ట్రాల్లో వర్గీకరణ అమలు చేయడంలో ప్రభుత్వాన్ని నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. ఈ నిర్లక్ష్యం నిరసిస్తూ ప్రభుత్వంఫై ఒత్తిడి పెంచే విధంగా భవిష్యత్తు ఉద్యమ కార్యచరణకై కర్నూలు జిల్లా నందు కార్యకర్తల సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ప్రేమ్ రాజు మాదిగ,విజ్జి మాదిగ, శేషన్న మాదిగ, ఏబీయం పాలెం ఎమ్మార్పీఎస్ నాయకులు నిమ్మకాయల మోహన్, కళాకర్, రాజు, రాము, వంశి, స్వరూప్, సన్నీ, లక్ష్మన్న, సూరి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ముచ్చట్లలో కార్తీక మాస పూజలు

బేతంచెర్ల అక్టోబర్ 27 పల్లె వెలుగు న్యూస్

బేతంచెర్ల పట్టణ శివారులో ఉన్న హెచ్ కొట్టాల గ్రామం బస్ స్టాప్ నుండి మూడు కిలోమీటర్ల దూరంలో ముచ్చట్ల దేవాలయం.కలదు. కొండ కోనల నడుమ, అందమైన పచ్చిక బయల్లతో, జలజల పారే సెలయేరు పక్కన ఉన్న దేవాలయమే ముచ్చట్ల క్షేత్రం. ఈ క్షేత్రం నందు కొలువై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవస్వామి దేవాలయమును ముక్కోటి దేవతలు దివి నుండి భువికి దిగివచ్చి ముచ్చటించుకున్నారని అందువల్ల ఈ పురాతన శైవ దేవాలయంనకు ముచ్చట్ల అనే పేరువచ్చిందని పురాతన గాధ. ఈ క్షేత్రం నందు కొలువై ఉన్న శివ పార్వతులకు దేవతలు పూజలు చేశారని అంటారు.ప్రతి సంవత్సరం కార్తీక మాసం నెలలో శివ మాలాధరులు, భక్తులు, అధిక సంఖ్యలో ప్రజలు కదిలి వచ్చి కార్తీక మాసం లో పూజలు నిర్వహిస్తారు. నవంబరు 1 వతేది కార్తీక మాసం ప్రారంభం అవుతుందని, భక్తులకు అన్ని సౌఖర్యాలు కల్పించడం జరుగుతుందని ఆలయ ఈవో మద్దిలేటి తెలిపారు.



## లైసెన్సులు లేకుండా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు.. డీఎస్పీ రవి కుమార్



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 27 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో రానున్న దీపావళి పర్వదినాన్ని ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆళ్లగడ్డ డీఎస్పీ రవికుమార్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం తమ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అధి రాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు బాణాసంచా విక్రయ దారులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఆళ్లగడ్డ ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన బహిరంగ ప్రదేశంలో మాత్రమే స్టాల్స్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి దుకాణదారుడు తప్పనిసరిగా లైసెన్సులను కలిగి ఉండాలని లైసెన్సులు లేకుండా టపాకాయలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రవి కుమార్ హెచ్చరించారు. బాణాసంచా కాల్చేటప్పుడు శబ్ద కాలుష్యం ఉండరాదన్నారు. దుకాణదారులు నీరు, ఇసుక సిద్ధంగా ఉంచుకోవాలని, విద్యుత్ సౌకర్యాన్ని కూడా తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ రవికుమార్ వివరించారు.అనంతరం

ఆళ్లగడ్డ పట్టణ శివార్లలో ఏర్పాటుచేసిన బాణాసంచా , క్రాకర్స్ దుకాణాలను ఆళ్లగడ్డ డి.ఎస్.పి రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణ లైసెన్సులను, స్టాకు నిలువలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వినియోగదారులు బాణాసంచా కొనుగోలుకు వచ్చినప్పుడు ప్యాకుల మీద ఉండే ఎమ్మార్పీ ధరలకు విక్రయించకుండా డిస్కౌంట్ ధరలకు విక్రయించాలని డీఎస్పీ రవికుమార్ దుకాణ నిర్వాహకులకు సూచించారు.



## ఆంగ్ల విద్యపై ప్రతి ఒక్కరు పట్టుసాధించాలి... డీఎస్పీ రామాంజి నాయక్,

### స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాన్ని ఆవిష్కరించిన డిఎస్పి



**ఆత్మకు అక్టోబర్ 27 పల్లె వెలుగు న్యూస్** ఆంగ్లము విదేశీ భాష అయినప్పటికీ ప్రస్తుతం కాలంలో ఇంగ్లీష్ విద్య ఎంత అవసరమో అందరికీ తెలుసునని విద్యార్థులు చదువుతోపాటు ఆంగ్లంలో మంచి పట్టు సాధిస్తే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని డిఎస్పి రామాంజి నాయక్ అన్నారు,ఆదివారం పుస్తక రచయిత కిరణ్ కుమార్ జనసేన పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్,డీఎస్పీ రామాంజినాయకులు కలిసి ఆయన చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరింప చేశారు, ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రస్తుతం కాలంలో ఆంగ్ల విద్య ఎంతో అవసరమని ఏ రంగమైన ఆంగ్ల విద్య పైనే ఆధారపడి నడుస్తుందని అన్నారు , ప్రస్తుతం ఆంగ్ల విద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని కిరణ్ కుమార్ ఆంగ్ల ని సులభంగా నేర్చుకుని విధంగా పుస్తకాన్ని తయారు చేయడం హర్ష నియం అభినందనీయమని అన్నారు, సమాజానికి తన వంతు సహాయం అందించేందుకు యువత ముందుకు రావాలని కోరారు, అనంతరం పుస్తక రచయిత కిరణ్ కుమార్ జనసేన పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమారులు మాట్లాడుతూ ప్రస్తుత ఆంగ్ల విద్య విధానాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు సులభంగా ఇంగ్లీష్ నేర్చుకునేలా పుస్తకాన్ని తయారు చేయడం జరిగిందన్నారు, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థుల భవిష్యత్తు ఆంగ్ల విద్య పైనే ఆధారపడి ఉందన్నారు, భవిష్యత్తు పొందాలంటే విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టు సాధించాలని కోరారు, ఆంగ్ల విద్యపై ప్రత్యేకంగా తయారుచేసిన పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు, త్వరలోనే విద్యార్థులకు ఈ పుస్తకాలను అందుబాటులోకి తేవడమే కాకుండా ఆన్ లైన్. లొ అందుబాటులో ఉండేలా చూస్తామని తెలిపారు,

## మహానంది క్షేత్రంలో కర్నూలు జేసి నవ్య పూజలు

**మహానంది అక్టోబర్ 27 పల్లె వెలుగు న్యూస్** మహానందీశ్వర స్వామివారి సన్నిధిలో కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య పూజలు నిర్వహించారు.స్వామివార్ల దర్శనార్థమై వచ్చిన వారికి ఆలయ ముఖమండపం వద్ద ఏఈఓ మధు,అర్చకులు స్వాగతం పలికారు.అనంతరం శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఆనవాయితీ ప్రకారం వేదపండితులు రవిశంకర్ అవధాని నాగేశ్వర శర్మ,హనుమంతరాయ శర్మలు వేద ఆశీర్వాదం అందించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.వారి వెంట తహశీల్దార్ రమాదేవి,ఆర్ ఐ వెంకట సుబ్బారావు,టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు,మల్లయ్య,తదితరులు ఉన్నారు.



## పాములపాడులోతెలుగుదేశం పార్టీసభ్యత్వ నమోదు కార్యక్రమం

**పాములపాడు మండల తెలుగు యువత అధ్యక్షుడు మద్దుకృష్ణ అధ్వర్యం లో తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం**

**పాములపాడు అక్టోబర్ 27 పల్లె వెలుగు న్యూస్** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం - 2024, నందికొట్కూరు నియోజకవర్గంలి

తెదేపా సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కుటుంబ సభ్యులకు, బంధువులకు సభ్యత్వం చేయించండి

మొబైల్ ఫోన్స్, కంప్యూటర్ ద్వారా వాట్సాప్, టెలిగ్రామ్ లింక్ ద్వారా ఆన్లైన్ లో కొత్త సభ్యత్వం తీసుకోవచ్చు, పాత సభ్యత్వం రెన్యూవల్ చేసుకోవచ్చు

లక్ష రూపాయలు చెల్లిస్తే.. శాశ్వత సభ్యత్వం పొందవచ్చు

వంద రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే.. ఇప్పటివరకు రెండేళ్ల పాటు 2లక్షల వరకు ప్రమాదబీమా సౌకర్యం ఉండేది

ఇప్పుడు అదే వంద రూపాయలతో 5లక్షల వరకు ప్రమాదబీమా సౌకర్యం కల్పించారు

సభ్యులు మరణిస్తే మట్టి ఖర్చులకోసం 10వేలు తక్షణ సహాయం

కుటుంబ పెద్దకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగినా, మరణించినా, వారి పిల్లల చదువులు, ఉద్యోగాలకోసం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సహాయం



భవిష్యత్ లో కార్యకర్తలకు, నాయకులకు ఏవైనా పదవులు రావాలన్నా.. కచ్చితంగా సభ్యత్వ నమోదు తప్పనిసరిగా ఉండాలి

కార్యక్రమం లో ఎ.చంద్ర శేఖర్ రావు,బూత్ కన్వీనర్ ఉస్మాన్ భాషా, కంబలపల్లె పాపిరెడ్డి మహేశ్వరరావు గోపాల్ హబీబుల్లా యేసన్న గురునాదు రాజు, బాలు షేన్ భాషరుద్రవరం ఉషెన్ భాషా పాల్గొన్నారు.

## ఇస్కాల గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన పోలీసులు



**పాములపాడు అక్టోబర్ 27 పల్లె వెలుగు న్యూస్** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు, ఆత్మకూరు డి.ఎస్.పి-ఆర్.రామంజి నాయక్ ఉత్తర్వుల మేరకు ఆత్మకూరు రూరల్ సి.ఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి జూపాడుబంగ్లా ఎస్సై- లక్ష్మీ నారాయణ, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు, ఆత్మకూరు ఎస్సై- నారాయణ రెడ్డి ల ఆధ్వర్యంలో మరియు సర్కిల్ పోలీస్ సిబ్బంది తో కలిసి పాములపాడు మండలంలోని, ఇస్కాల గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. తెల్లవారుజామున ఇస్కాల గ్రామము నందు ఇంతకు మునుపు ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన ముద్దాయిల ఇండ్లను, ట్రబుల్ మంగర్స్ ఇండ్లను, గడ్డివాములను, మిద్దెల మీద మరియు ఇంటింటికి వెళ్ళి తనిఖీలు చేయడం జరిగింది. ఈ తనిఖిలలో రికార్డులు లేని ద్విచక్ర వాహనాలను, ఆటోలను

11 ద్విచక్ర వాహనములను మరియు ఒక ఆటోను సీజ్ చేయడం జరిగిందన్నారు.

అనంతరం గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆత్మకూరు రూరల్ సి.ఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని, ఆటోలు అధిక లోడుతో అతివేగంగా, అజాగ్రత్తగా వెళ్లవద్దని

హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఓపెన్ డ్రింకింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

యువత సెల్ ఫోన్ కు అడిక్ట్ అయ్యారని, సెల్ ఫోన్ ప్రభావం భవిష్యత్తును నాశనం చేస్తుందని, యువత చదువుపై శ్రద్ధ వహించాలన్నారు.

మహిళలపై జరిగే వేధింపులను నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మినట్లైతే కేసులు నమోదు



చేసి రిమాండుకు తరలించడం జరుతుందని, ఏదేని సమాచారం ఉన్న పోలీసులకు తెలపాలని కోరారు.

అక్రమ సంబంధాలు ఇరువైపులా కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయని, భార్యాభర్తల బంధం గొప్పదని, అనవసరంగా కొంతమంది జీవితాలను పాడు చేసుకుంటున్నారని, మట్కా, ఆన్లైన్ గేమింగ్, పేకాటకు దూరంగా ఉండాలని, ఆన్లైన్ లో వచ్చే లింకులను, మెసేజ్ లను నమ్మి ఆన్లైన్ మోసాలకు గురికావద్దని, ఆన్లైన్ ఫ్రాడ్ జరిగిన వెంటనే 1930 కు కాల్ చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ- ఏసయ్య, రైటర్ రమణ,హెడ్ కానిస్టేబుల్ రామేశ్వరరావు, పోలీస్ కానిస్టేబుళ్లు రసూల్, యాగంటి, శ్రీనివాసులు, తదితర పోలీస్ పాల్గొన్నారు.

## కులగణతోనే సామాజిక న్యాయం.



**పల్లె వెలుగు న్యూస్ వెలుగోడు**

ఆర్థిక సమానత్వము, సామాజిక సమానత్వము ఇంకా అభివృద్ధి చెందనందువల్ల కుల గణన చేపట్టి దాని ప్రకారము రిజర్వేషన్లు, బడ్జెట్ కేటాయింపులు జరిగితేనే అభివృద్ధి చెందగలరని వక్తలు పేర్కొన్నారు. స్థానిక లిటిల్ ఏంజిల్స్ పాఠశాలలో ఆదివారం సాయంత్రం కులగణాలతోనే సామాజిక న్యాయం అనే అంశముపై చర్చావేదిక నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ రఘురాముడు యాదవ్ , లిటిల్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ ఇమ్మానుయేల్ , లాయర్ రవి, ఉపాధ్యాయ సంఘం తాలూకా నాయకుడు రామకృష్ణ, కులగణన ను తప్పకుండా ప్రభుత్వాలు చేపట్టాలని , బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని , ప్రైవేటు సెక్టార్లలో కూడా రిజర్వేషన్లను పాటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వము రిజర్వేషన్లు అమలు చేస్తున్న విధానముతోనే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని అన్నారు. అన్ని వర్గాలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ, మిగిలిన ఓపెన్ కేటగిరి లో రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని చెప్పారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని , చట్టసభల్లో రిజర్వేషన్ ఎందుకు చేయరని వారు ప్రశ్నించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బహుజనులకు తీరని అన్యాయము జరుగుతుందని అన్నారు. కుల గణనను పంచాయతీ ఎన్నికలలోగా రాష్ట్ర ప్రభుత్వము అమలు చేయాలని తెలిపారు. కుల వివక్షత వల్లనే రిజర్వేషన్లు పుట్టుక వచ్చాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఖలీల్ , పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకుడు సుంకన్న , క్రీడా సమితి మహిళా సంఘం నాయకురాలు జోష్ణ , బృందావనం స్కూలు కరస్పాండెంట్ ఫయాజ్ , ఆవాజ్ కమిటీ నాయకుడు రఫీ , జన సేన నాయకుడు షాలు , నాగేశ్వరరావు యాదవ్,సుబ్రహ్మణ్యము, తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం లో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలం. అక్టోబర్ 27 .పల్లె వెలుగు న్యూస్** శ్రీశైలం దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా ఆదివారం శైవసాహిత్య కవితావైభవం అనే అంశంపై ప్రసంగ కార్యక్రమం నిర్వహించారు.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఆదివారం సాయంకాలం నుండి ఈ ప్రసంగ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఈ కార్యక్రమములో డా. పాతూరి సుబ్రహ్మణ్యకవి శ్రీశైల క్షేత్ర ప్రాశస్త్యాన్ని వివరించడం జరుగుతోంది.

అనంతరం బ్రహ్మ పురోహితం వట్టి విజయకుమార్ శర్మ. హైదరాబాద్ వారు శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్ల మహిమా విశేషాలను వివరించడం జరుగుతోంది.అదేవిధంగా ప్రఖ్యాశంకర్ శివభక్తి వైశిష్ట్యంపై ప్రసంగించనున్నారు

కాగా నిత్య కళారాధనలో భాగంగా ప్రవచనం, హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా భాగంగా ఈ నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి.



## పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం. సిపిఎం

**= తర్తూరు గ్రామంలో సిపిఎం రెండవ మండల మహాసభ నిర్వహించారు.**

**= రాబోయే కాలంలో ఐక్య ఉద్యమాలు**



**నందికొట్కూరు పల్లె వెలుగు న్యూస్** డిసెంబర్9, 10 తేదీల్లో నందికొట్కూరులో జిల్లా మహాసభలు జూపాడుబంగ్లా అక్టోబర్ 27 (నంది పత్రిక) ప్రజా సమస్యల పరిష్కారం ఎర్రజెండా పోరాటాల ద్వారానే అవుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు పూజారి రామిరెడ్డి సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఊరూరా ఇంటింటికి ఎర్రజెండా సిద్ధాంతాలు, పోరాటాల్ని విస్తృతంగా, ప్రచారం చేస్తామన్నారు. మండలంలోనీ బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం వారు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోరాటం చేస్తానన్నారు. సిపిఎం మండల మహాసభలు పూర్తిచేసుకుని డిసెంబర్ లో 9, 10 నందికొట్కూరులో సిపిఎం జిల్లా మహాసభలు నిర్వహిస్తామన్నారు. ఈ మహాసభలను నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తంగడంచ ఫారంలో పరిశ్రమలో స్థాపించి, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఏడు మందితో మండల నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. మండల కన్వీనర్ గా ఎం. కర్ణ, కో కన్వీనర్ ఆకుల రాము, కమిటీ సభ్యులుగా= శ్రీనివాసులు, పద్మావతమ్మ, చాబోల్ నాగన్న, నాగేశ్వరరావు, రంగమ్మ, ఈ కార్యక్రమంలో లోగో రెడ్డి శివ జయరాని రంగన్న మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## గత ప్రభుత్వం చేసినట్టు పంచాయతీ నిధులు పక్కదారి పట్టించవద్దు: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

రాష్ట్రంలో జరిగే ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీపడొద్దని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తనిఖీలు చేస్తుండాలని ఆదేశించారు.

ఉపాధి హామీ, ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం చేసినట్టు పంచాయతీ నిధులు పక్కదారి పట్టించవద్దు అని అధికారులకు స్పష్టం చేశారు.

రాష్ట్రంలోని పంచాయతీల్లో అభివృద్ధి పనుల నాణ్యతపై అధికారులు నిన్న తనిఖీలు చేశారు. పనుల తనిఖీపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ, ఇతర అధికారులతో పవన్ కల్యాణ్ నేడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పై వ్యాఖ్యలు చేశారు.

# ప్రైవేటు పాఠశాలల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు

## అన్ని పాఠశాలలలో ఒక పిరియడ్ క్రీడకు కేటాయించేందుకు చర్యలు.
## -రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి



**కడప చీఫ్ బ్యూరో అక్టోబర్,27 పల్లె వెలుగు న్యూస్**

ప్రైవేటు పాఠశాలల న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం కడప నగరంలోని ఉమేష్ చంద్ర కళ్యాణ మండపం లో అన్ ఎయిడెడ్ పాఠశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్ లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు కూడా ఒక కన్నుగా ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో అన్ని రంగాలను అభివృద్ధి చేసే దిశగా ముందుకెళ్తుందని చెప్పారు. ప్రైవేటు పాఠశాలల సమస్యలు తమ దృష్టికి వచ్చాయో వాటన్నిటిని న్యాయపరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలలను నిర్వహించడం జరుగుతోందని అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలు కూడా పేద విద్యార్థుల కోసం ఆదరించడం జరుగుతోందని చెప్పారు. అలాగే వారు కూడా ప్రైవేటు పాఠశాలలో చదివి ఉన్నత స్థితికి ఎదిగారని, మంచి స్థానాలలో ఉన్నారని అన్నారు. ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రైవేటు పాఠశాలల ఉనికిని కాపాడేందుకు ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. న్యాయపరమైన సమస్యలను పరిశీలించి రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకునేందుకు దోహదపడతామని చెప్పారు. ప్రైవేటు పాఠశాలల బస్సుల పై డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థులు మానసికంగానే కాకుండా శారీర దృఢత్వానికి అన్ని పాఠశాలలకు ఒక చట్టాన్ని తీసుకురాబోతున్నామని పాఠశాలల ఒక పీరియడ్ క్రీడకు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు తీసుకుంటామని అన్నారు.

కడపఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్ని రంగాలను నిర్వీర్యం చేసిందని అన్నారు. ప్రైవేటు పాఠశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు, క్యాటగిరి వైజ్ విభజించి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకెళ్తామన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్లడం జరుగుతుందని చెప్పారు. టిడిపి పోలిట్ బ్యూరో శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా



రంగానికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తూ ముందుకెళ్తోందని ప్రైవేటు పాఠశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఉస్మా ప్రెసిడెంట్ జి. శ్రీనివాసుల రెడ్డి, సెక్రెటరీ టి రమేష్ రెడ్డి, బీరం విద్యాసంస్థల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వివేకానంద రెడ్డి, ఏపీపీఎస్ఎ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం రాజు, ప్రైవేటు డిగ్రీ కళాశాలల ప్రెసిడెంట్ మదన్, తదితర ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# కులగణాలతోనే సామాజిక న్యాయం అనే అంశముపై చర్చావేదిక



**వెలుగోడు . అక్టోబర్ 27 . పల్లె వెలుగు న్యూస్** కులగణతోనే సామాజిక న్యాయం.ఆర్థిక సమానత్వము, సామాజిక సమానత్వము ఇంకా అభివృద్ధి చెందనందువల్ల కుల గణన చేపట్టి దాని ప్రకారము రిజర్వేషన్లు, బడ్జెట్ కేటాయింపులు జరిగితేనే అభివృద్ధి చెందగలరని వక్తలు పేర్కొన్నారు. స్థానిక లిటిల్ ఏంజిల్స్ పాఠశాలలో ఆదివారం సాయంత్రం కులగణాలతోనే సామాజిక న్యాయం అనే అంశముపై చర్చావేదిక నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ రఘురాముడు యాదవ్ , లిటిల్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ ఇమ్మానుయేల్ , లాయర్ రవి, ఉపాధ్యాయ సంఘం తాలూకా నాయకుడు రామకృష్ణ, కులగణన ను తప్పకుండా ప్రభుత్వాలు చేపట్టాలని , బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని , ప్రైవేటు సెక్టార్లలో కూడా రిజర్వేషన్లను పాటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వము రిజర్వేషన్లు అమలు చేస్తున్న విధానముతోనే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని అన్నారు. అన్ని వర్గాలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ, మిగిలిన ఓపెన్ కేటగిరి లో రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని చెప్పారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని , చట్టసభల్లో రిజర్వేషన్ ఎందుకు చేయరని వారు ప్రశ్నించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బహుజనులకు తీరని అన్యాయము జరుగుతుందని అన్నారు. కుల గణనను పంచాయతీ ఎన్నికలలోగా రాష్ట్ర ప్రభుత్వము అమలు చేయాలని తెలిపారు. కుల వివక్షత వల్లనే రిజర్వేషన్లు పుట్టుక వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఖలీల్ , పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకుడు సుంకన్న , క్రీడా సమితి మహిళా సంఘం నాయకురాలు జోష్ణ , బృందావనం స్కూలు కరస్పాండెంట్ ఫయాజ్ , ఆవాజ్ కమిటీ నాయకుడు రఫీ , జన సేన నాయకుడు షాలు , నాగేశ్వరరావు యాదవ్,సుబ్రహ్మణ్యము, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మురిపించిన మంచు మేఘాలు

## వంజంగి మేఘాల కొండపై సందడి
## వంజంగి, చెరువులవేనం వద్ద పర్యాటకుల సందడి
## సహజసిద్ధ ప్రకృతి అందాలకు ఫిదా
## బొర్రా గుహలు మొదలుకుని లంబసింగి వరకు కోలాహలం

**పాడేరు/**మన్యంలోని సందర్శనీయ ప్రాంతాల్లో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. అనంతగిరి మండలం బొర్రా గుహలు మొదలుకుని చింతపల్లి మండలం లంబసింగి వరకు పర్యాటకుల కోలాహలం కొనసాగింది.

ఏజెన్సీలో మంచు కురుస్తుండడంతో సందర్శకుల తాకిడి క్రమంగా పెరిగింది. దీంతో ఆదివారం అనంతగిరి మండలం బొర్రా గుహలు, కటికి, తాడిగుడ జలపాతాలు, అరకులోయ మండలంలో మాడగడ మేఘాల కొండ, రణజిల్లెడ జలపాతం, కొత్తవలస వ్యవసాయ క్షేత్రం, డుంబ్రిగుడ మండలంలోని చాపరాయిగెడ్డ, పెదబయలు మండలంలో తారాబు జలపాతం, పాడేరు మండలంలో మినుములూరు, మోదాపల్లి కాఫీ తోటలు, అమ్మవారి పాదాలు, పాడేరు మోదకొండమ్మ ఆలయం, వంజంగి హిల్స్, జి.మాడుగుల మండలంలోని కొత్తపల్లి జలపాతం, తదితర ప్రాంతాలను పర్యాటకులు అధిక సంఖ్యలో సందర్శించారు.

**వంజంగి కొండపై..**

పాడేరు మండలంలోని వంజంగి మేఘాల కొండపై పర్యాటకుల సందడి నెలకొంది. మేఘాల కొండపై పాల సంద్రాన్ని మంచు మేఘాలు, సూర్యోదయం వేళ భానుడి కిరణాలను తిలకించేందుకు ఆదివారం వేకువజామునే అధిక సంఖ్యలో పర్యాటకులు ఇక్కడికి చేరుకున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు శనివారం రాత్రి పాడేరు చేరుకుని అక్కడ బస చేశారు. ఆదివారం వేకువజామునే వంజంగి కొండ వద్దకు చేరుకున్నారు. అక్కడి ప్రకృతి అందాలను ఆస్వాదించారు.

**లంబసింగిలో..**

ఆంధ్రకశ్మీర్ లంబసింగికి పర్యాటకుల తాకిడి పెరిగింది. పర్యాటక సీజన్ ప్రారంభం కావడంతో ప్రకృతి అందాలను వీక్షించేందుకు అధిక సంఖ్యలో సందర్శకులు వస్తున్నారు. ఆదివారం వీకెండ్ కావడంతో లంబసింగికి భారీగా పర్యాటకులు తరలి వచ్చారు. ఉదయం ఐదు గంటల నుంచే లంబసింగి జంక్షన్, తాజంగి జలాశయం, చెరువులవేనం వ్యూపాయింట్ వద్ద పర్యాటకుల సందడి ప్రారంభమైంది. చెరువులవేనం వ్యూపాయింట్ వద్ద మంచు అందాలను తిలకిస్తూ పర్యాటకులు ఎంజాయ్ చేశారు. సాయంత్రం వరకు లంబసింగి పరిసర పర్యాటక ప్రాంతాలు సందర్శకులతో రద్దీగా కనిపించాయి. అలాగే యర్రవరం జలపాతానికి పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చారు.

**బొర్రాగుహలు వద్ద..**

మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన బొర్రాగుహల వద్ద ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. ఆదివారం 2,500 మంది పర్యాటకులు బొర్రాగుహలను సందర్శించగా, రూ.2 లక్షల ఆదాయం వచ్చింది. గతవారంతో పోలిస్తే పర్యాటకులు తక్కువగానే వచ్చారు.



# అధునాతనం ఈ సనాతనం!

ఇప్పటి సంగతి తెలియదు కానీ, ఓ నలభై యాభై ఏళ్ల కిందట చాలామంది యూనివర్సిటీ ప్రొఫెసర్లు, ముఖ్యంగా తెలుగు ప్రొఫెసర్లు, సంప్రదాయవాదులుగానే ఉండేవాళ్లు. క్లాసుల్లో పాఠాలు కూడా అట్లాగే చెప్పేవాళ్లు. అటువంటి ఒక తెలుగు ఆచార్యుడు, ఏదో పాఠం చెబుతూ కారల్ మార్క్స్ పేరు ఎత్తుకున్నారు. ఆశ్చర్యకరంగా, ప్రశంసించడం మొదలుపెట్టారు. ఇంతకీ ఆయన మార్క్స్‌లో కనిపెట్టిన గొప్ప గుణం ఏమిటంటే, నూటాయాభై ఏళ్ల పాతవాడవడం. అంత పూర్వపు కాలంలోనే, అంత గొప్పగా చదువుకుని కొత్త సిద్ధాంతం చెప్పాడు అని మార్క్స్‌ను మెచ్చుకున్నారు. ఆ అధ్యాపకుడి తన్మయం, సిద్ధాంతం గురించి కాదు, మార్క్స్ ప్రాచీనత గురించి.

పాతకు ఎప్పుడూ అటువంటి ఫాలోయింగ్ ఉంటుంది. అట్లాగని, ఎప్పుడూ ఒకే 'పాత' ఉండదు. ఎప్పటికప్పుడు కొత్త 'పాత' కూడా ఏర్పడుతుంది. హాయిగా ఉండేదనిపించే గతం మీద మనిషికి బెంగగా ఉంటుంది. వర్తమానం మీద విసుగ్గా ఉంటుంది. గతకాలము మేలు వచ్చుకాలము కంటెన్ అనాలనిపిస్తుంది. కొత్తొక వింత పాతొక రోత అని వెక్కిరించాలనిపిస్తుంది.

పాతను ప్రేమించాలంటే, గడచిన యుగాల గురించి, చరిత్ర గురించి పెద్దగా తెలియనక్కరలేదు. గతించిపోయిన విలువలు తిరిగి రావాలని ఉంటుంది కానీ, అలనాటి జీవనసరళి యథాతథంగా కావాలని అందరూ కోరుకోరు. ఆధునిక ప్రయాణసాధనాలూ, యంత్ర సదుపాయాలూ లేని కాలంలోకి వెళ్లాలంటే, విశ్వనాథ సత్యనారాయణకు కూడా విముఖతే ఉంటుంది. తంత్రిలో విద్యుత్ ప్రవహింపజేసిన మహాశక్తి ఏది వంటి ఎదురుప్రశ్నలేవో వేశారు కానీ, ఆయన కరెంటును కాదనలేదు.

ఛాందసవాదుల్లో అతి కొద్దిమంది మాత్రమే అరచేతులు అడ్డుపెట్టి మార్పును ఆపాలని, గడియారాన్ని వెనక్కు తిప్పాలని గట్టిగా ప్రయత్నం చేస్తారు. అత్యధికులు మాత్రం, గతాన్ని ఒక భావనగా మార్చేసి, ఆరాధిస్తూ, ప్రచారం చేస్తూ, భౌతిక జీవితంలో వర్తమానపు పోకడలోనే వ్యవహరిస్తుంటారు. ఎవరి వల్ల సమాజానికి ఎంత నష్టం, ఎంత లాభం అన్నది ఆసక్తికరమైన చర్చ. కానీ, గతారాధకులందరినీ, ఛాందసులుగా లెక్కగడితే మాత్రం తప్పులో కాలువేసినట్టే.

సనాతనవాదం ఈ మధ్య చాలా వార్తలలోకి వచ్చింది. ఈ సనాతనం అంటే నికార్సయిన నిర్వచనం ఏమిటో ఎవరికీ తెలియదు. మార్పులేనిది, నిరంతరమైనది, శాశ్వతమైనది అని అర్థాలున్న 'సనాతనం', దేన్ని సూచిస్తున్నదన్న విషయంలో ఒక స్థిరమయిన ఏకాభిప్రాయం ఏర్పడలేదు. కానీ, సనాతనాన్ని విమర్శించేవారు మాత్రం, సనాతనులంటే, గతించిపోయిన చెడుగులను అన్నిటినీ తిరిగి తేవడానికి ప్రయత్నిస్తున్నవారిగా చిత్రిస్తున్నారు. చాతుర్వర్ణ వ్యవస్థను, అంటరానితనాన్ని, సతీసహగమనాన్ని, బాల్యవివాహాలను తిరిగి సమాజంలోకి తేవాలనుకుంటున్నారా అని సనాతనవాదులను ప్రశ్నిస్తున్నారు.

సనాతనవాదులకు తామెందుకు సనాతనాన్ని సమర్థిస్తున్నదీ పెద్దగా తెలియదు. భారతదేశంలో హిందూ మతం ప్రాచీనమైనదని, ఆ మతధర్మం సహస్రాబ్దాల పరీక్షకు నిలిచిందని, దానికి ప్రమాదం వస్తే తాము నొచ్చుకుంటామని, ఆగ్రహిస్తామని సనాతనవాదులు చెబుతుంటారు. ఘర్షణాత్మక సంవాద సందర్భాల్లోనే వారికి సనాతనవాదం స్ఫురణకు రావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. సాధారణ సందర్భాలలో ఎవరూ సనాతనవాదాన్ని బోధించి, ప్రచారం చేయడం పెద్దగా చూడము. ఎందుకంటే, ఏయే అంశాలు సనాతనం అవుతాయో, హిందూమతం కీలకసారాంశం ఏమిటో చెప్పమంటే వారు సరైన సమాధానం ఇవ్వగలగడం కష్టమే. నిజానికి, ఒకే రకమైన సమాధానం ఇంకా రూపొందలేదు. ధర్మం అనే మాట వేదాల్లోనే ఉంది కానీ, 'సనాతన ధర్మ' అనే జంట పదాల ప్రయోగం బౌద్ధంలోనే మొదలు. బౌద్ధం ప్రకారం, సత్యమే సనాతనధర్మం. మహాభారతంలో అనేక చోట్ల సనాతన ధర్మం అనే మాటలు కనిపిస్తాయి. సత్యం అనే అర్థంతో పాటు, ఇంకా అనేక సందర్భాలలో వేరు వేరు అర్థాలలో ఆ ప్రయోగం చూడవచ్చు. వేరు వేరు సనాతన ధర్మాలున్నాయన్న ప్రస్తావన కూడా భారతం ఆదిపర్వంలో ఉన్నది.

ఏ సాంస్కృతిక జీవనంలో అయినా ఒక అంతస్సూత్రం ఉండవచ్చు. అనేక కాలాల గుండా కొనసాగే ఒక సారాంశ విలువ ఉండవచ్చు. ఆ అర్థంలో సనాతన ధర్మం అనే మాట వాడడంలో తప్పేమీ లేదు. కానీ, చారిత్రకంగా చూసినప్పుడు, ఇప్పుడు హిందూమతంగా పిలుస్తున్నది ఒకనాడు వైదిక ధర్మంగా, అనంతరం అనేక ఆరాధనాశాఖలుగా, భక్తిమార్గాలుగా కొనసాగి, వలసపాలనలో ఏకీకరణ చెందింది. బ్రిటిష్ హయాంలోనే, భారతదేశానికి ఒక ఉమ్మడిగతాన్ని నిర్మించవలసిన అవసరం ఏర్పడింది. ఆ ఉమ్మడి గతాన్ని సనాతన ధర్మం లేదా సనాతన సంస్కృతిగా పిలవడం మొదలయింది. ఈ చారిత్రక ప్రయాణాన్ని పక్కన బెడితే, ప్రస్తుతం సనాతన ధర్మం అనేది సాంస్కృతిక మత జాతీయవాదానికి పునాదిభావనగా పరిణమించింది. ఇతరాన్ని నిర్వచించడం ద్వారా తనను నిర్వచించుకుంటున్నప్పుడు, ఒక తన్మయ, సగర్వ భావం కలిగించగలిగే గతానికి చెంది ఉండడం ఒక అవసరం అవుతుంది. దానికేమీ ప్రత్యేక నిర్వచనాలుండవు. ప్రస్ఫుటంగా కనిపించే భిన్నత్వాన్ని కొనసాగించే ప్రేరణ ఇవ్వడమే ఈ భావన ప్రయోజనం. నిజానికి సనాతనవాదం పేరుతో ఒక సమూహాన్ని ఎవరూ సమీకరించలేదు కానీ, ఒక దశాబ్దంగా భారతదేశంలో ఉన్న ప్రత్యేక సాంస్కృతిక పరిస్థితుల్లో రూపొందిన తీవ్ర జాతీయవాదులను, వారి సానుభూతిపరులనే సనాతనవాదులుగా అంతా పరిగణిస్తున్నారు.

ప్రగతిశీలురు, హేతువాదులు పొరబడుతున్నట్టు, ఈ సనాతనవాదులు ఆధునికతకు, ఆధునిక జీవనసరళికి వ్యతిరేకులు కారు. నిజానికి ఈ సనాతన భావనే ఆధునికమైనది. సనాతనవాదులెవరూ తమ పిల్లలను ఆధునికవిద్యకు, విదేశీ ఉద్యోగాలకు ఎడం ఉంచడం లేదు. ఎవరూ సాంప్రదాయిక దుస్తులు మాత్రమే ధరించడం లేదు. ప్రత్యేక సందర్భాలలో తప్ప మతపరమైన చిహ్నాలు ధరించడం లేదు. మొత్తం సమాజంలో ఎంత మేరకు ఉన్నదో వారిలో అంత మాత్రమే కులతత్వం ఉన్నది. అయినా, వారిలో కూడా కులాంతర వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. దురాచారాల సంస్కరణకు వారు విముఖంగా లేరు. ఆధునిక శాస్త్రవిజ్ఞానం వారు కూడా అధ్యయనం చేస్తున్నారు. ఆలోచనల్లో అపసవ్యత, అన్య మతస్థుల విషయంలో అసహనం పాలు ఎక్కువ ఉండవచ్చును కానీ, తక్కిన అన్ని విషయాల్లోనూ వారు సాధారణ ఆధునిక జీవనులే.

ఉదయనిధి స్టాలిన్ సనాతనవాదాన్ని నిర్మూలించాలన్నప్పుడు సంచలనం కలిగినమాట నిజమే కానీ, తమిళనాడు క్షేత్రంలో ఆ మాటకు ఉండే అర్థం, ప్రాసంగికత వేరు. బ్రాహ్మణాధిక్యానికి, ద్రావిడ వ్యతిరేకతకు గుర్తుగా సనాతనాన్ని ఉదయనిధి చూశారు. భారతీయ జనతాపార్టీ కానీ, దాని సహచర సాంస్కృతిక సంస్థలు కానీ ఆ ప్రకటనను తీవ్రంగా వ్యతిరేకించాయి. కానీ, సనాతనవాదంలో సమర్థించవలసిన అంశాల గురించి వాదనలు చేయలేదు. ఉదయనిధి వంటి వారి వాదనలు, దాని ప్రతివాదనలు ప్రజలలో భావాల రీత్యా తీవ్ర విభజనను కలిగిస్తాయి, అందులో బీజేపీకి, దాని మిత్రులకు ప్రయోజనం ఉన్నది కనుక, ఆ వివాదాన్ని కొనసాగిస్తూ పోయారు. అంతిమంగా అది భావాల, విలువల పోరాటంగా కంటె, ఒక రాజకీయ పోరాటంగా పరిణమించింది.

సనాతనవాదాన్ని వ్యతిరేకించాలనుకునే వివిధ సిద్ధాంతవాదులు ఎవరైనా, ఎదుటివారిని, వారి మొత్తం రాజకీయార్థిక, సాంస్కృతిక వర్తమాన విధానాలకు విమర్శించాలి తప్ప, వారేదో ఆదిమయుగంలోకి సమాజాన్ని నడిపించేవారన్నట్టు వాదనలు నిర్మించడం మానుకోవాలి. సనాతనవాదాన్ని గాఢంగా నమ్మడం, ఆధునిక జీవనంలోని ప్రగతిశీల మార్పులను మందగింపజేయడమో, నిరోధించడమో చేసేమాట నిజమే. మొత్తంగా సామాజిక, రాజకీయ ప్రయాణాన్ని గుణాత్మకంగా ప్రభావితం చేస్తుంది కూడా. అంతేతప్ప, అది తిరిగి అస్పృశ్యతను, రాచరికాన్ని తిరిగి తీసుకురాదు. అంతర్గత సంస్కరణలను కూడా అడ్డగించదు. అయితే, అమెరికాలో రిపబ్లికన్ల వలె ఒకటి రెండు అంశాల్లో సాంప్రదాయికతను ప్రతీకాత్మకంగా బలవంతంగా కొనసాగించవచ్చు. అన్ని రకాల ఆధునిక వ్యవస్థలను, శాస్త్ర ప్రగతిని అనుభవించే రిపబ్లికన్లు గర్భస్రావ హక్కు విషయంలో పట్టింపుగా ఉంటారు, అలాగే, ఇతరుల కంటె ఎక్కువ వర్ణవివక్ష చూపుతారు.

ఒక పరంపర నిరంతరాయంగా ఉంది అనుకోవచ్చును కానీ, అది ఏ మార్పూ లేకుండా యథాతథంగా కొనసాగుతూ వచ్చిందని చెప్పలేము. ప్రపంచంలో ఏ మతమూ మార్పులు లేకుండా సాగలేదు. ఏ సమాజమూ విలువలలో మార్పులు చేర్పులు లేకుండా ప్రయాణించలేదు. శాశ్వతమైన విలువ ఏదైనా ఉందంటే అది మార్పు మాత్రమే. ఒక సుస్థిర ప్రాచీన ధర్మం ఉన్నదనీ, దానికి తాము చెంది ఉన్నామని, దానిని కాపాడుకోవాలనీ భావించడం ఒక సాంస్కృతికరాజకీయ అవసరం. వర్తమానంలోని వాస్తవికతకు చెంది ఉండడంలోని అసౌకర్యాన్ని, పరాయితనాన్ని తొలగించగలిగితే, మనిషికి ఈ పారంపరిక అగత్యం ఉండకపోవచ్చు. అంతేకాదు, పరంపర ఏకైకం కాదు. గతం నుంచి కొనసాగింపు ఒకే కోవలో ఉండదు. వర్తమాన ప్రత్యామ్నాయాలు మాట్లాడేవారు, గతంలోని ప్రత్యామ్నాయాలను కూడా అన్వేషించాలి. ఆలింగనం చేసుకోవాలి. అనేక మార్గాల మధ్య స్పర్ధ, ఘర్షణ సనాతన చరిత్రలో భాగమే.

సనాతనవాదాన్ని రాజకీయంగా, సైద్ధాంతికంగా వ్యతిరేకించాలనుకునేవారు, ఆ పనిని తప్పుడు ప్రాతిపదికల మీద చేయకూడదు. ప్రత్యర్థుల ఆలోచనా విధానాన్ని, రంగం మీదకు వచ్చిన సాంస్కృతిక భావనలను డీకోడ్ చేయడంలో విఫలం కావడం యుద్ధరంగంలో ఒక బలహీనత.

